క్లుప్తంగా

టూరిజం చైర్మన్‌కు శుభాకాంక్షలు



రఘునాథపల్లి: రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌ను శనివారం ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కలిసి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో గెల్లు శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మండలంలోని ఖిలాషాపూర్ సర్వాయి పాపన్న కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు రమేష్‌యాదవ్ తెలిపారు.రైతుబంధు మండల కన్వీనర్ గొరిగె రవి, తాటికొండ వెంకటేష్‌యాదవ్, కేమిడి రాజు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌వీ నాయకులు..



జనగామ: తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్లు మేడారపు సుధాకర్, రావుల తిరుమల్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. వారి వెంట జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ ఉన్నారు.

మహిళా కండక్టర్ నిజాయితీ



పాలకుర్తి టౌన్: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ప్రయాణికురాలికి అందజేసి నిజాయితీని చాటుకుంది మహిళా కండక్టర్. శనివారం వరంగల్–1డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హనుమకొండ నుంచి పాలకుర్తి వెళ్తున్న బస్సులో ఇప్పగూడెం వరకు ప్రయాణించిన లలిత అనే ప్రయాణికురాలు రూ. 70 వేల విలువైన సెల్‌ఫోన్ బస్సులో పోగొట్టుకుంది. బస్సు పాలకుర్తికి చేరే సమయానికి బస్సు సీటులో పడి ఉన్న సెల్‌ఫోన్‌ను మహిళా కండక్టర్ గాడిపెల్లి ప్రభావతి తన వద్ద భద్రపరిచి, తమ సిబ్బంది ద్వారా విచారించి తిరిగి ప్రయాణికురాలుకు అప్పగించి నిజాయతీని చాటుకుంది. ప్రయాణికులు మహిళ కండక్టర్‌ను అభినందిచారు.

24 గంటల్లో ఇంటికి చేరిన బాలిక

- మిస్సింగ్ కేసుపై సత్వరమే స్పందించిన పోలీసులు



చిల్పూరు: మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన నూనె పావని కనిపించడం లేదంటూ తల్లి సునిత శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసును నమోదు చేసిన ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ 24 గంటల్లో బాలికను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి 9గంటల ప్రాంతంలో బాలిక మిస్సింగ్ కేసు వివరాలను వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం ఎవరికి తెలియకుండా వెళ్లిన పావని దుగ్గొండిలోని బంధువుల ఇంటికి వెళ్లింది. ఆమె ఫోన్ నంబర్ ట్రాక్ చేయడం ద్వారా బాలిక అక్కడ ఉన్నట్లు గుర్తించి బాలికను క్షేమంగా తమ పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు.

దేవస్థాన మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ మృతి



శ్రీనివాస్ (ఫైల్)

లింగాలఘణపురం: మండలంలోని జీడికల్ వీరాచల రామచంద్రస్వామి ఆలయ మాజీ డైరెక్టర్ కారంపురి శ్రీనివాస్ (40) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీనివాసు గత కొంత కాలంగా జీర్ణ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. గురువారం ఉదయం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా జీర్ణ సంబంధిత వ్యాధికి ఆపరేషన్ చేస్తుండగానే గుండెపోటు రావడంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాసు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

క్రమబద్ధీకరించకుంటే సమ్మె



రఘునాథపల్లి: సమ్మె నోటీసు అందజేస్తున్న కార్యదర్శులు



బచ్చన్నపేట: వినతి పత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు



నర్మెట: ఎంపీడీఓకు నోటీసు ఇస్తున్న కార్యదర్శులు

రఘునాథపల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించకుంటే సమ్మెకు వెళ్తామని మండల పంచాయతీ కార్యదర్శులు శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ హసీంనకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, భాస్కర్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నప్పటికీ ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయక పోవడం తగదన్నారు. ఇప్పటికైనా స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించి జీఓ విడుదల చేయాలని, లేని పక్షంలో ఈ నెల 28 నుంచి నిరవదిక సమ్మె చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. విజయ్‌కుమార్, సాయిబాబా, సంతోష్, నర్సింహులు, మధు, అశోక్, శివకుమార్, నరేష్ నర్మదా, సుజలా, మౌనిక, పూజిత, సంధ్యారాణి, బానుప్రియ, రాధిక పాల్గొన్నారు.

కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

బచ్చన్నపేట: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రఘురామకృష్ణకు మండల పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రాన్ని అందించారు. అనిల్‌రాజ్, భరత్ కిషోర్, ప్రశాంత్ ఆచార్య, సతీష్‌రెడ్డి, రూపాచైతన్య, రేవతి, భానుచందర్, చారి, రాజశేఖర్, కవిత, ప్రశాంత్, కిరణ్, కర్ణాకర్, రమేష నరేష్, మధు, శృతి, రుబీనా సుల్తానా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సమ్మె నోటీస్

నర్మెట: ప్రభుత్వం నిర్ణయించిన ప్రొబేషనరీ నాలుగేళ్ల కాలపరిమితి ముగిసినా రెగ్యులరైజేషన్‌పై తిరిగి నిర్ణయం వెలుబడకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ ఎండి ఖాజామొయినుద్దీన్, ఎంపీఓ అరవింద్ చౌదరీలకు సమ్మెనోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దామెర వంశీ మాట్లాడుతూ ఈనెల 28 లోగా ప్రభుత్వం తమను రెగ్యులరైజ్ చేయని పక్షంలో సమ్మె బాట పడతామని తెలిపారు. కానుగంటి సుభేష్, గిరి, రిజ్వాన్, సుజాత, కళ్యాణి, గణేష్, అనిల్, శ్రీధర్, శ్రీనివాస్, యాకూబ్, వినయ్ ఉన్నారు.

తరిగొప్పులలో..



తరిగొప్పులలో..

తరిగొప్పుల: ప్రొబేషనరీ గడవు ముగిసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలని,లేనియేడల సమ్మె బాట పట్టనున్నట్లు పంచాయత కార్యదర్శులు ప్రభుత్వాన్ని డిమాండ్.ఈ మేరకు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆదేశాల మేరకు ఎంపీడీఓ జయరావుకు సమ్మె నోటీసులు అందజేశారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులకు అందని ‘దళితబంధు’

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం దళితులకు జీవనోపాధి కోసం అందిస్తున్న దళిత బంధు పథకం అర్హులకు అందడం లేదని మండలంలోని పోచన్నపేట సామాజిక కర్త తుప్పతి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దళితబంధు పథకాన్ని పైరవీలతో డబ్బులను తీసుకుంటూ అధికార పార్టీ నాయకులకే అంటగడుతున్నారని అన్నారు. చాలా మంది దళితులు కడు దీన స్థితిలో ఉన్న వారికి అందించకుండా అధికార పార్టీ నాయకులు తమ ఇష్టాను సారం అందజేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అర్హులైన వారికిఅందించాలని, లేని పక్షంలో అర్హులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

చిల్పూరు: మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం రెండోసారి ఎంపీటీసీల కోరం లేక పోవడంతో సభను వాయిదా వేయాలంటూ మల్కాపూర్ ఎంపీటీసీ మునిపల్లి సుధాకర్ తీర్మానం చేశారు. దీంతో ఎంపీపీ సరిత సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 10న సమావేశం నిర్వహించగా ఎంపీటీసీల కోరం లేక పోవడంతో వాయిదా వేశారు. తిరిగి శనివారం కూడా కోరం లేక పోవడంతో వాయిదా వేశామని చెప్పారు. త్వరలో సర్వసభ్య సమావేశం తేదీని ప్రకటిస్తామని ఎంపీడీఓ పులుగు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

పేదల పెన్నిధి కేసీఆర్



చెక్కులు అందజేస్తున్న రమణారెడ్డి

బచ్చన్నపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల పాలిటి పెన్నిధి అని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు పెద్ద జబ్బు చేస్తే కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవడానికి సీఎం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, సర్పచ్‌లు వడ్డెపల్లి మల్లారెడ్డి, పర్వతం మధుప్రసాద్, మల్లేశం, ఎంపీటీసీలు దూడల కనుకయ్య, కర్ణాల వేణుగోపాల్, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, నాయకులు అంజయ్య, శిధర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, నరేందర్, వినోద్‌కుమార్, ఖైసర్, సందీప్, ప్రమోద్, జగన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్‌కు తరలిన బీజేపీ శ్రేణులు



జనగామ: మార్చ్‌కు వెళ్తున్న బీజేపీ శ్రేణులు, జిల్లా అధ్యక్షుడు దశమంతరెడ్డి



నర్మెట నుంచి వెళ్తున్న..

జనగామ/నర్మెట: ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో బీజేపీ తలపెట్టిన పోరుబాటలో భాగంగా నిరుద్యోగ మార్చ్‌కు జిల్లా నుంచి శనివారం ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 250 వాహనాల్లో భారీ ర్యాలీగా బయలు దేరారు. జిల్లా ఉపాధ్యక్షుడు బేజాది బీరప్ప, కొంతం శ్రీనివాస్, గుజ్జుల నారాయణ తదితరులు ఉన్నారు. అలాగే నర్మెట మండలం నుంచి మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యాన నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, ధరావత్ వినోద్, ప్రభాకర్‌రెడ్డి, కొర్ర సాయినాథ్, రాజు, శంకర్, మధు, జహంగీర్, శ్రీధర్, కొంరెల్లి, రంజిత్, శివ, శేఖర్, సాయి, శ్రీను, అరవింద్ ఉన్నారు.

పలువురికి ‘దళిత రత్న’ అవార్డులు



దళిత రత్న అవార్డు అందుకుంటున్న శివశంకర్

జనగామ రూరల్: అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం అందించే దళిత రత్న అవార్డులను జిల్లాకు చెందిన తాటి కుమార్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వర్కింగ్ చైర్మన్ జంగా శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజమౌళి, మాల సంఘాల ఐక్య వేదిక చైర్మన్ చెరుకు రామచంద్రం, రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, గిరి తదితరులు వారిని అభినందించారు.

ఇఫ్తార్ విందు



జనగామ: ఇఫ్తార్ విందులో ముస్లింలు



బచ్చన్నపేట: ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

జనగామ: టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని పట్టణంలోని అన్ని మసీద్‌లో శనివారం ముస్లిలకు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా పొన్నాల వారికి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

బచ్చన్నపేట: ముస్లింకు పవిత్ర మాసమైన రంజాన్ నెలలో మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందును ఇస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసి టీపీసీసీ మాజీ చైర్మన్ పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు ముస్లింలకు ఇఫ్తార్ విందు లిప్రా గార్డెన్‌లో ఇచ్చారు. పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, నాయకులు అల్వాల ఎల్లయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, దాచేపల్లి రాజయ్య, బండారి మల్లయ్య, రాగిషెట్టి అబ్బసాయిలు, రమేష్, మహిపాల్‌రెడ్డి, బళ్లెపు యాదగిరి, భాస్కర్, మల్లేశం, అశోక్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన సర్పంచ్

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌లోని స్వయంభూ శ్రీ సిద్దేశ్వరాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో కలిసి గ్రామంలో గౌడ కులస్తులు నిర్మించనున్న రేణుకా ఎల్లమ్మ ఆలయానికి కూడా నిధులను కేటాయించాలని వినతి పత్రాన్ని అందించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

రెండు రోజులుగా రోడ్డు పక్కనే బైక్..



లింగాలఘణపురం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రహరీ పక్కన, పోలీసుస్టేషన్ సమీపంలో గత రెండు రోజులుగా ఓ మోటర్ సైకిల్ అనుమానాస్పదంగా ఉంది. టీఎస్04ఈబీ 2298 నంబర్ గల గ్లామర్ వాహనం ఈ నెల 13వ తేదీన ఉదయం నుంచి రోడ్డు పక్కనే సైడ్ స్టాండ్ వేసి ఉంది. తహసీల్దార్ కార్యాలయం, పోలీసుస్టేషన్‌కు వచ్చినవారిదనే భావనతో స్థానికులు భావించారు. రెండు రోజులుగా అక్కడే ఉండడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వాహనాన్ని అక్కడే వదిలేసి వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు.

బియ్యం అందజేత

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌లో ఇటీవల మృతి చెందిన రమేష్ కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, సామాజిక సేవాకర్త ముక్కెర తిరుపతిరెడ్డి పంపించిన 50 కిలోల బియ్యాన్ని ఎంపీటీసీ నీల శైలజ అందించారు. శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

‘నిధుల దుర్వినియోగం నిరూపిస్తే రాజీనామా చేస్తా’



చిల్పూరు: నిధులు దుర్వినియోగం చేసినట్లు తనపై ఇద్దరు ఎంపీటీసీలు ఆరోపణలు చేశారని, వాటిని నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తానని ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత అన్నారు. ఈ మేరకు శనివారం శ్రీపతిపల్లి బీఆర్‌ఎస్ నాయకుడు కేశిరెడ్డి మనోజ్ రెడ్డి నివాసంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఎంపీటీసీగా చిల్పూరు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన తనను ఎంపీపీగా తోటి ఎంపీటీసీ ఎన్నుకున్నప్పటి నుంచి వారిని కుటుంబ సభ్యుల్లా చూసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడుతున్నానని తెలిపారు. తనపై వెంకటాద్రిపేట, పల్లగుట్ట ఎంపీటీసీలు ఎన్నకూస కుమార్, జీడి ఝాన్సీ రూ. 20లక్షలు దర్వినియోగం చేసినట్లు ఆరోపణలు చేశారని, ఆరోపణలు నిరూపిస్తే వెంటనే రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. దీని వెనుక సొంత పార్టీలోని బడా నాయకుల హస్తం ఉందని చెప్పారు.

చర్చకు రావాలి..

తనపై ఆరోపణలు చేసిన ఇద్దరు ఎంపీటీసీలు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో చర్చకు రావాలని అన్నారు. లేని పక్షంలో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. మల్కాపూర్ ఎంపీటీసీ మునిపల్లి సుధాకర్, నాయకులు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, మాలోతు రమేష్‌నాయక్, రంగు రమేష్ పాల్గొన్నారు.

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి



రఘునాథపల్లి: మాట్లాడుతున్న కొడిదేటి కుమార్



చిల్పూరు: ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న వీఓఏలు

రఘునాథపల్లి: రెండు దశాబ్దాలుగా చాలీ చాలని వేతనాలతో మహిళా సంఘాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కొడిదేటి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శనివారం మండలంలోని అశ్వరావుపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద సంఘం నాయకులతో కలిసి ప్రభుత్వ వైఖరిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాల స్థిరత్వం, సమాజాభివృద్ధి కోసం పని చేస్తున్న వీఓఏలపై ప్రభుత్వం వివక్ష చూపడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలని, లేని పక్షంలో ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. తాళ్లపల్లి హరిశంకర్, కందుకూరి యోన, గుగులోతు వీరన్న, పరుశరాములు పాల్గొనగా వీరికి పొన్నగంటి యాదగిరి, కొలిపాక రాజశేఖర్, సుధీర్‌లు సంఘీబావం తెలిపారు.

వీఓఏలకు కనీస వేతనం ఇవ్వాలి

చిల్పూరు: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో పనిచేస్తున్న వీఓఏలకు కనీస వేతనం రూ.15వేలు ఇవ్వాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రసిడెంట్ అరుణదేవి, జిల్లా ప్రసిడెంట్ పద్మావతి, వైస్ ప్రసిడెంట్ ఏదునూరి రమాదేవి తదితరులు ఉన్నారు.

బీరప్ప పండుగకు ఎమ్మెల్యే విరాళం



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

బచ్చన్నపేట: నారాయణపురంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బీరప్ప పండుగ నిర్వహణకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రూ. 50 వేలు విరాళం అందించారు. పండుగ నేపథ్యంలో వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు శనివారం ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. సామరస్యపూర్వకంగా పండుగను నిర్వహించుకోవాలని ఆయన వారికి సూచించారు.

మిత్రుల చేయూత



సాయం అందజేస్తున్న స్నేహితులు

పాలకుర్తిటౌన్: ఇటీవల మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు చేయూతనందించారు. మండలంలోని ముత్తారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002లో పదో తరగతి చదివిన పిండిపోలు మధుసూదన్ అనారోగ్యంతో మృతి చెందాడు. పేదింటికి చెందిన మిత్రుడు కాలం చేయడంతో ఆ కుటుంబానికి చేయూతనందించాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు రూ.54 వేలు సేకరించి కుమార్తెల పేరిట పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. శనివారం గ్రామంలో నిర్వహించిన మధుసూధన్ దశదినకర్మ సందర్భంగా కుమార్తెలు భావన, వర్షిణిలకు పూర్వవిద్యార్థుల బృందం ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్, ఖాతా పుస్తకాన్ని అందించారు. పూర్వ విద్యార్థులు చెరుకు శేఖర్, కడపర్ల సోమేశ్వర్, ఆకుల సతీష్, రాంచందర్, లక్ష్మణ్, కుమారస్వామి, రాము, యాకయ్య, వెంకటేశ్వర్లు, అవినాష్, సారంగపాణి, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పరామర్శ

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు బండమీది వెంకన్న ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. హైదరాబాద్‌లోని సుప్రజ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకన్నను శనివారం కారంకి ఫౌండేషన్ హ్యాండ్స్ ప్రతినిధులు కె.శివనారాయణగౌడ్, వంగ రాములుగౌడ్, ఏడుకొండలుగౌడ్ పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాధితుడికి ఉచిత వైద్యం అందజేస్తున్న సుప్రజ ఆస్పత్రి ఎండీ శిగ విజయ్‌కుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సన్మానం

పాలకుర్తి: మండలంలోని తీగారం గ్రామానికి చెందిన కళాకారుడు పోగు అయోధ్య రాములును తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో సాహిత్య కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తికొండ ప్రతాప్ ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళా వేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 48 గంటలు తెలుగు సాహిత్య బ్రహ్మోత్సవాల్లో అయోధ్య రాములు పాల్గొని సమాజ హితం కోరేది సాహిత్యం అంటూ గీతాన్ని ఆలపించి అందరిచే శభాష్ అనిపించుకున్నారు.

అవార్డు గ్రహీతకు..

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెంకు చెందిన మబ్బు పరశురాములుకు బీఆర్.అంబేడ్కర్ నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా కళ్లెంలో అంబేడ్కర్ యువజన సంఘం, స్నేహయూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మబ్బు క్రాంతి, కన్నయ్య, ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉపేందర్, నాయకులు మార్పు శ్రీనివాసురెడ్డి, మల్లేశం, శ్రీధర్, రాజ్‌కుమార్, అంజయ్య, నాగరాజు, కనకరాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి

చిల్పూరు: ప్రతీ విద్యార్థి అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని సెనెర్జియా గ్రూపు చైర్మన్ జీడీ జాన్ పిలుపునిచ్చారు. మండలంలోని పల్లగుట్టలో శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని సెనెర్జియా గ్రూపు నిర్వాహకులు డాక్టర్ చిర్ర సుమన్‌గౌడ్ సహకారంతో ధార రాజేష్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు. గ్రూపు సభ్యులు జీవకిరణ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

జఫర్‌గఢ్: ఈ నెల 29, 30 తేదీల్లో జనగామ పట్టణంలో జరగనున్న రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి రజిత యాకయ్య కోరారు. మండల కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. సంఘం నాయకులు నల్లతీగల బాలయ్య, శ్రీను, చిరంజీవి, సంతోష్, యాకయ్య, మాదరాజు సంతోష్, నల్లతీగల సారయ్య ఉపేంద్ర, రుపమ్మ, భాగ్యమ్మ, సత్తమ్మ, సుజాత, బుజ్జమ్మ, పిచ్చమ్మ, సుకునమ్మ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న ఎంపీఓ సుధీర్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామ సమగ్ర అభివృద్ధికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎంపీఓ, శివునిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సుధీర్‌కుమార్ అన్నారు. మండలంలోని శివునిపల్లి గ్రామసభను గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీఓ హాజరయ్యారు. ముందుగా గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న పలు సమస్యల్ని గ్రామసభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా గ్రామంలో సైడ్ డ్రైనేజీలు, అదనపు విద్యుత్‌పోల్‌లు, మిగిలి ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్‌లు తదితర సమస్యలపై మాట్లాడారు. ఇష్టారాజ్యంగా శిఖం, పంచరాయి భూములు ఆక్రమిస్తున్నా ఎవ్వరూ స్పందించడం లేదన్నారు. ఇందుకు ఎంపీఓ స్పందిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవతో పనిచేస్తామని, పనుల ప్రాధాన్యతను బట్టి తీర్మానాలు చేసి పనులు చేయిస్తామన్నారు. గ్రామ పంచాయతీ భూముల కబ్జాపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎంపీటీసీ గుర్రం రాజు, వార్డు సభ్యుడు గుర్రం రాజు, లైన్‌మన్ కాల్‌రామ్‌నాయక్, వీఆర్‌ఏ గుర్రం రమ్యజ్యోతి, తోట రమేష్, తోట లక్ష్మీనారాయణ, కూరెళ్ళి కృష్ణమూర్తి, గట్టు రాజు, కె.శరత్‌కుమార్, చల్లా రఘురెడ్డి, గంగారపు మధుసూదన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.